# అప్పడి కథ



పూర్వము అప్పడని ఒక్కడుండెను. ఇద్దరు ఉన్‌డుటకు పీలు లేకనే వక్కడు వున్‌డెను. వానికి డబ్బుగల స్నేహితుడూ గలడు.

అందువల్ల డబ్బులేదు. అందు స్నేహితుడు అప్పుడికి మొహమాటంచే ప్రతిదినమూ ఒక వరహా బదులు ఇచ్చుచుండెనూ. ఇట్లుండగా ఒక దిన మున అప్పడు ఇట్లాలోచించెను; వీడు నాకు రోజురోజూ వడ్డీ వరహా ఇస్తూ వున్నాడుగదా, వక్కసారే వంద ఎందుకు అడగరాదూ. వీడు ఇవ్వ రాదూ. ఇట్లా యోచించి అట్లా అప్పడు మిత్రుడుని ఒకరోజున వక్క సారిగా వంద వరహాలు అడిగేనూ. వాడు వెంటనే నావద్ద అంత డబ్బు లేదుగదా ఏమి చేయుదునూ అని యోచించి ఓరీ అప్పడూ నావద్దలేదు అని చెప్పివేసెనూ. మొహమాటమూ పోయింది గావున మరునాడు కూడా ఒక వరహా యివ్వలేదూ.... అని కథ ముగించాడు చీమల సింహాద్రి ఆయాస పడుతూ.

## బొత్తు పరిహసించుట

ఆ దారినపోతున్న బొతు సుబ్బన్నకి దూరంగా ఆగి బక బక నవ్వి ఈ సింహాద్రిగారు మన కథలనే మనుష్యుల మీద అల్లి తమాషాగా చెబుతున్నారు అని తమాషాగా నవ్వి, నాగలక్ష్మి బుస్సుమనేసరికి తుర్రున పారిపోయింది.